# బహుముఖ ప్రజ్ఞాశాలి

తెనుగులెంక తుమ్మల సీతారామ మూర్తి

నన్నపార్యుని నుడిలోని నవకమెరిగి
ఒడలి, తిక్కన్ననుడిలోని నడక నేర్చి
యీ కవీమణి పుట్టిన యింటి జిగికి,
మెట్టినింటి వన్నియకును మెరుగు పెట్టె

కవితయందె కాదు, కమనీయ సంస్కృతి
రక్షయందు, గాన దీక్ష యందు,
బహుముఖ ప్రసంగ పరిపాటియదీమె
వీను మిగిలె, నాంధ్ర విశ్వమునకు